# హునైన్ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.08.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۝ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ
نَسْتَعِيْنُ ۝ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۝ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۝

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

ఘజ్వాత్ (యుద్ధాలు) మరియు సరాయాలు (దండయాత్రల) ఆధారంగా పవిత్ర ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన జరుగుతుండెను. దీనిని కొనసాగిస్తు నేడు హునైన్ యుద్ధం గురించి కొన్ని విషయాలను ప్రస్తావింతును. ఈ యుద్ధం హిజ్రీ 8వ సంవత్సరం షవ్వాల్ నెలలో జరిగింది. హునైన్ అనేది మక్కా మరియు తాయిఫ్ మధ్య ఉన్న ఒక నగరం పేరు. ఇది మక్కాకు దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ యుద్ధం ఆ ప్రాంతంలోనే జరిగింది కాబట్టి దీనికి హునైన్ యుద్ధం అని పేరు వచ్చింది. ఈ యుద్ధంలో పాల్గొన్న ప్రధాన తెగ హవాజిన్. అందుకే దీనిని హవాజిన్ యుద్ధం అని కూడా అంటారు. కొంతమంది దీనిని ఔతాస్ యుద్ధం అని కూడా పిలుస్తారు, ఎందుకంటే శత్రు సైన్యంలో కొంత భాగం హునైన్ నుండి పారిపోయి ఔతాస్ అనే లోయలోకి వెళ్ళింది. ముస్లింలు అక్కడికి వెళ్లి శత్రువులను ఓడించారు. అందుకే కొందరు ఈ పేరు పెట్టారు. అయితే చాలా మంది చరిత్రకారులు 'సరయ్యా అవ్‌తాస్' ను విడిగా పేర్కొన్నారు.

హునైన్ యుద్ధం గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లు ప్రస్తావన లభిస్తుంది: అనగా అల్లాహ్ చాలా సమయములలో మీకు సహాయము చేసెను. (ప్రత్యేకముగా) మీ ఆధిక్యత మిమ్ములను గర్వములో పడవేసినప్పుడు మీ (ఆధిక్యత) మీకు ఎట్టి లాభమును చేకూర్చలేని దినమున భూమి విశాలముగానున్నను, మీకు స్థానము లభించ లేదు. మీరు వీపులు చూపుతు ముఖములు త్రిప్పుకొనిరి. అల్లాహ్ తన సంతృప్తిని తన ప్రవక్తకి, విశ్వాసులకు ఉపదిష్టించి మీరు చూడ లేని సైన్యమును (అనగా దేవదూతలను) అవతరింప జేసెను. అవిశ్వాసులకు శిక్ష విధించెను. అవిశ్వాసుల ప్రతిఫలమిదే. అల్లాహ్ ఇట్టి శిక్ష తరువాత తమకు ప్రీతిపాత్రుడైన వానిని అనుగ్రహించెను. అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, కారుణ్య మూర్తి.

దీని కారణం ఏమిటంటే, మక్కా జయించిన తర్వాత, అప్పటికి అరేబియాలోని పెద్ద తెగలు ఇస్లాంను స్వీకరించాయి లేదా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతను అంగీకరించాయి. కానీ మక్కాకు సమీపంలో నివసించే బనూ హవాజిన్ మరియు బనూ సఖీఫ్ తెగలు చాలా మొండిగా, యుద్ధ ప్రియులుగా

ఉండేవి. అవి విధేయతను నిరాకరించడమే కాకుండా వారి నాయకులు సమావేశమై ఇట్లనసాగిరి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) మక్కాతో సహా అరేబియా తెగలను తమ విధేయతలోకి తెచ్చుకున్నారు. ఇప్పుడు వారు తప్పకుండా మన వైపు వస్తారు. కాబట్టి వారు మనపై దాడి చేయడానికి ముందే మనం వారిపై దాడి చేయడం ఉత్తమం. ఇంకా ఇట్లన్నారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇప్పటివరకు అనుభవం లేని వ్యక్తులను ఎదుర్కొన్నారు, ఇంకా మాతో ఆయనకు పోరాటం జరగలేదు.

బనూ హవాజిన్‌తో పాటు, సఖీఫ్, నస్ర మరియు జష్మ్ తెగల యుద్ధ వీరులందరూ ఏకమయ్యారు. బనూ సాద్ బిన్ బకర్ మరియు బనూ హిలాల్ తెగల నుండి కూడా కొందరు వ్యక్తులు గుమికూడినారు. కొన్ని కథనాల ప్రకారం, బనూ హవాజిన్ తెగలు ముస్లింలను ఎదుర్కోవడానికి చాలా ముందే సన్నాహాలు ప్రారంభించాయి. ఎందుకంటే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో సహా ఇతర తెగలను క్రమంగా తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని వారు గమనించారు. దీంతో బహుశా విగ్రహారాధన అంతమైపోయి, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అనుచరులు అందరిపై విజయం సాధిస్తారేమోనని వారికి ఆందోళన కలిగింది. కాబట్టి వారిని అడ్డుకోవడం అవసరమని వారు భావించిరి. ఇందుకోసం వారు సన్నాహాలు ప్రారంభించి, ఉర్వా బిన్ మస్ఊద్ నాయకత్వంలో ఒక ప్రతినిధి బృందాన్ని జోర్డాన్‌లోని జుర్ష్ నగరానికి పంపి, అక్కడి నుండి ఆయుధాలు, యుద్ధ సామాగ్రిని తీసుకురావడానికి ప్రయత్నించారు.

ఈ బనూ హవాజిన్ సన్నాహాల గురించి ఇలా తెలిసింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా విజయం కోసం మదీనా నుండి మక్కాకు బయలుదేరడానికి నిర్ణయించుకున్నప్పుడు, వారు స.అ.స. హారావల్ అనగా ముందస్తు బృందంగా కొంతమందిని ముందుకు పంపారు. ఆ బృందం హవాజిన్ తెగకు చెందిన ఒక వ్యక్తిని బంధించింది. అతనొక గూఢచారి. హవాజిన్ తరపున ముస్లింలపై నిఘా ఉంచడానికి అతను తిరుగుతున్నాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని ప్రశ్నించినప్పుడు, బనూ హవాజిన్ పెద్ద సైన్యాన్ని సమీకరించిందని, బనూ సఖీఫ్‌ను కూడా తమతో కలుపుకున్నదని, భారీ ఆయుధాలు, యుద్ధ సామాగ్రి కోసం జుర్ష్ వైపు ఒక ప్రతినిధి బృందాన్ని పంపిందని అతను తెలిపెను.

బనూ హవాజిన్ ఈ సన్నాహాల్లో ఉన్నప్పుడే, మక్కా ఎలాంటి పెద్ద ప్రతిఘటన లేకుండానే సులభంగా జయించబడింది. దీంతో బనూ హవాజిన్ తమకున్న శక్తి అహంకారంతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులను ఎదుర్కొనుటకు మనం స్వయంగా బయలు దేరాలని నిర్ణయించుకున్నారు. తమకు ఉన్న నమ్మకం ప్రకారం, ముస్లింలను ఓడించి వారిని పూర్తిగా నాశనం చేయగలమని వారు భావించారు. ఈ తెగలన్నీ బనూ హవాజిన్ నాయకుడు 30 ఏళ్ల యువకుడైన మాలిక్ బిన్ ఔఫ్‌ను తమ సైన్యాధిపతిగా ఎన్నుకున్నాయి. ఇలా సుమారు ఇరవై వేల మంది సైన్యంతో హునైన్ వైపు పయనమైనారు.

ఈ యుద్ధానికి సిద్ధమయ్యే క్రమంలో, బనూ హవాజిన్ నాయకుడు మాలిక్ బిన్ ఔఫ్ అరబ్ చరిత్రలో ఎవరూ తీసుకోని ఒక అసాధారణ నిర్ణయం తీసుకున్నాడు. తన సైన్యంలోని ప్రతి యోధుడు తమ ఇంటి నుండి ఒంటరిగా కాకుండా తమ భార్యాపిల్లలు, పశువులతో పాటు సమస్త సంపదను వెంట తీసుకొని యుద్ధానికి రావాలని ఆదేశించాడు. ప్రతి సైనికుడు వీరోచితంగా, ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడాలని అతని ఉద్దేశ్యమై ఉండెను.

హవాజిన్ వైపు నుంచి ఒక వృద్ధుడు దురైద్ బిన్ సిమ్మహ్, యుద్ధం చేయడాన్ని వ్యతిరేకించినట్లు కూడా ప్రస్తావన లభిస్తుంది. మాలిక్ బిన్ ఔఫ్ (హవాజిన్ నాయకుడు) మరియు ఇతర తెగల నాయకులు తమ భార్యాపిల్లలు, పశువులను వెంట తీసుకొని బయలుదేరి ఔతాస్ లోయలోకి చేరుకొని అక్కడ గుడారాలు వేసుకున్నారు. అప్పుడు మాలిక్ బిన్ ఔఫ్ యుద్ధ ప్రణాళికలను వ్యతిరేకిస్తు దురైద్ బిన్ సిమ్మహ్ ఇట్లనెను. నీకు యుద్ధం చెయ్యరాదు. ఓ హవాజిన్ ప్రజలారా! అల్లాహ్ మీద ఒట్టు, ఈ సలహా సరైనది కాదు. ఈ వ్యక్తి మీ స్త్రీలను అవమానపరచి, మిమ్మల్ని శత్రువులకు అప్పగించి, తాను స్వయంగా సఖీఫ్ కోటల్లో దాక్కుంటాడు. కాబట్టి మీరు వెనక్కి తిరిగి వెళ్ళండి. ఇతన్ని వదిలేయండి. అతనిలా యుద్ధం చేయకూడదని సలహా ఇచ్చాడు. ఈ మాటలు విన్న మాలిక్ బిన్ ఔఫ్, తన ఖడ్గాన్ని తీసి ఇలా అన్నాడు, "ఓ హవాజిన్ ప్రజలారా! అల్లాహ్ మీద ఒట్టు, మీరు నాకు విధేయత చూపాలి, లేకపోతే నేను ఈ ఖడ్గాన్ని నా ఛాతీలోకి దించుకుంటాను అనగా ఆత్మహత్య చేసుకుంటాను. హవాజిన్ ప్రజలు పరస్పరం చర్చించుకొని ఇట్లన్నారు. "అల్లాహ్ మీద ఒట్టు, మనం మాలిక్‌ను ధిక్కరిస్తే, అతను ఆత్మహత్య చేసుకుంటాడు. అతనొక యువకుడు. అనంతరం మనకు వృద్ధుడైన దురైద్ మాత్రమే మిగులుతాడు, అతనితో కలిసి మనం యుద్ధం చేయలేము. కావున మీరు మాలిక్‌తో ఏకీభవించండి. ఫలితంగా ఇలాగే జరిగింది. దురైద్ బిన్ సిమ్మహ్ ఇచ్చిన సలహాను అనుసరిస్తు మాలిక్ తన సైనికులతో ఇట్లనెను. మీరు పర్వతాలు మరియు లోయల మధ్యలో దాచుకోండి. తద్వారా మొదటి దాడినే అకస్మాత్తుగా కలిసి చెయ్యండి. ఇలా మీరు ఇస్లామీ సైన్యాన్ని ఓడించగలరు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు హవాజిన్ తెగల సన్నాహాల గురించి వార్తలు అందినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం బనూ హవాజిన్ సైనిక పరిస్థితులను తెలుసుకోవడానికి అబ్దుల్లాహ్ బిన్ అబూ హద్రద్ (రజి)ను పంపించారు. వారు హవాజిన్ సైన్యంలోకి ప్రవేశించి, అటు ఇటు తిరుగుతు అన్ని రకాల సమాచారాన్ని సేకరించిరి. వారు ఒకటి లేదా రెండు రోజులు వారి మధ్య ఉండిరి. ఆ తరువాత వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మొత్తం సమాచారాన్ని అందించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తప్పనిసరి పరిస్థితిలో పోరాటానికి సన్నాహాలు చెపట్టారు.

బనూ హవాజిన్‌ను ఎదుర్కోవడానికి మక్కా నుండి బయలుదేరే ముందు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరిశీలించగా సంభవించే యుద్ధానికి తగినన్ని యుద్ధ సామాగ్రి ఇస్లామీ సైన్యం దగ్గర లేకుండెను. ఈ లోపాన్ని భర్తీ చేయడానికి, వారు స.అ.స. అప్పటికి బహుదైవారాధకుడిగానే ఉన్న మక్కా ధనిక నాయకుడు సఫ్వాన్ బిన్ ఉమయ్యాను కొన్ని ఆయుధాలను అప్పుగా అడిగారు. ఇలాగే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ పినతండ్రి కుమారుడైన నౌఫల్ బిన్ హారిస్ నుండి మూడు వేల బల్లెములను అరువుగా తీసుకొని ఇట్లన్నారు. నీ బల్లెములను శత్రువుల వెనుక భాగంలో గుచ్చుకోవడాన్ని నేను చూస్తున్నాను. వారి స.అ.స. ఈ వాక్యంలో శత్రువు ఓటమికి గురై పారిపోవును, భారీ ప్రాణ నష్టాన్ని మూటగట్టుకొనుననే వార్త ఉండెను. ఇంకా ఇబ్న్ అబీ రబీఅ నుండి కూడా కొన్ని ఆయుధాలు అరువుగా తీసుకున్నారు.

పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణాల ఈ కోణం గమనించదగ్గది. ఎందుకనగా వారు స.అ.స. మక్కాను జయించారు. ఇప్పుడు ఇదొక పరాజిత జాతిగా ఉండెను. యుద్ధ ఆచారాల ప్రకారం విజేత జాతియే పరాజిత జాతి ధనానికి యజమాని అవుతుంది. కాని ఇప్పుడు యుద్ధానికి ఆయుధాల

ఆవసరం ఏర్పడినప్పుడు ఒక్కొక్క ఆయుధాన్ని అప్పుగా తీసుకున్నారు. ఎన్ని ఆయుధాలు తీసుకుంటున్నామో వాటన్నిటిని తిరిగి ఇస్తామని వాగ్దానం చేశారు. ఇలాగే అబూ జహల్ సవతి సోదరుడైన అబ్దుల్లాహ్ బిన్ అబీ రబీఅ దగ్గర ముప్ఫై, నలభై వేల దిర్‌హమ్‌లను అప్పుగా తీసుకున్నారు. ఒక కథనం ప్రకారం వీరు మక్కా విజయం రోజున ఇస్లాం స్వీకరించిరి.

హుజూరె అన్వర్ ఈ విషయాన్ని వివరిస్తు ఇట్లనిరి. వివిధ అవసరాల నిమిత్తం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నగదను అప్పుగా తీసుకొని ఉండవచ్చును. వీటిలో ఆర్థిక సహాయంతో పాటు హతుల ప్రాణ నష్ట పరిహారం కొరకు చెల్లింపులు కూడ ఉండవచ్చును. ఇది అల్లాహ్‌కే మంచిగా తెలుసు. దీని మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావింతును. *ఇన్ షా అల్లాహ్.*

ముగింపులో హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తర్వాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. మొదటిది గౌరవనీయులైన ఖ్వాజా ముఖ్తార్ అహ్మద్ బట్ గారిది. ఈయన ఖ్వాజా అబ్దుల్ రహ్మాన్ సియాల్‌కోట్ గారి కుమారుడు. కేంద్ర స్థాయిలో ఈయన ఫజ్లె ఉమర్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా మరియు చాలా సంవత్సరాలు దారుల్ ఖజా రబ్వాలో ఖాజీగా కూడా సేవలందించారు. ఖజాలో నేను కూడా వీరితో కలిసి కొంతకాలం పని చేశాను. వీరు గొప్ప విజ్ఞానవంతులు, ఎంతో వినయశీలురు. వీరికి ఖిలాఫత్‌తో ఎల్లప్పుడూ ప్రగాఢ సంబంధం ఉండేది. తర్వాత నాతో కూడా చాలా మంచి సంబంధం ఉండెను. 2002వ సం॥లో వీరు కెనడాకు వలస వెళ్లారు. అక్కడ రీజనల్ అమీర్‌గా సేవలందించారు.

రెండవ అంత్యక్రియల ప్రార్థన, సయీదహ్ బేగం గారిది. ఈమె భారతదేశానికి చెందిన నజీర్ అహ్మద్ గారి భార్య. ఈమె కూడా ఇటీవలె 75 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ దయతో ఈమె 'మూసియా' (వసియ్యత్ చేసినవారు) కూడా. ఆమె జ్ఞాపకార్థం భర్తతో పాటు ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు ఉన్నారు. ఈమె తాహిర్ అహ్మద్ తారిఖ్, 'నాయిబ్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ ఖాదియాన్' గారి తల్లి. వీరు జమాఅత్ ప్రతినిధిగా ఇంగ్లాండ్‌కు వచ్చినప్పుడు, అక్కడ వీరి తల్లి చనిపోయారు. అందుకే వీరు ఈ అంత్యక్రియల ప్రార్థనలో పాల్గొనలేకపోయారు. ఈమె చిన్న కుమారుడు షబ్బీర్ అహ్మద్ కూడా జమాఅత్ ముఅల్లిమ్‌గా ఉన్నారు. ఇలాగే ఆమె కుమార్తె కూడా జబ్బార్ సాహిబ్ ముబల్లిగ్ సిల్సిలా గారి భార్య. మిగిలిన ఇద్దరు కుమారులు కూడా జమాఅత్‌కు సేవ చేస్తున్నారు. ఇది చాలా సేవ చేసే కుటుంబం. వీరి వంశంలో అహ్మదియ్యత్ హజ్రత్ ఖాజీ ముహమ్మద్ అక్బర్ భట్టీ సాహిబ్ (రజి) ద్వారా ప్రవేశించింది. వీరు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి సహాబీ (అనుచరుడు). ఆమె చాలా ధార్మికురాలు, నమాజ్, ఉపవాసాలను క్రమం తప్పకుండా పాటించేవారు.

---

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -